ఆదిలాబాద్ వార్త
అదిలాబాద్, మంచిర్యాల, అసిఫాబాద్, నిర్మల్,
బుధవారం 19, జులై 2023 8 పేజీలు

## స్పష్టమైన ఓటరు జాబితా తయారీలో
# బూత్ స్థాయి అధికారుల పాత్ర కీలకమైనది

-జిల్లా ఎన్నికల అధికారి బదావత్ సంతోష్

*మంచిర్యాల ప్రతినిధి, ప్రభాతవార్త*

స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించడంలో బూత్ స్థాయిల అధికారుల పాత్ర కీలకమైనదని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బదావత్ సంతోష్ అన్నారు.



2 లో..

## ముత్నూర్ గ్రామాన్ని ఆదర్శంగా...
# తీర్చిదిద్దాలి

వివరాలు 2 లో..





- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

*ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:*

ముత్నూర్ గ్రామాన్ని ఉత్తమ పంచాయతీగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పీఎస్ అన్నారు. మంగళవారం మండలంలోని ముత్నూర్ గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనపై సంబంధిత శాఖల అధికారులతో ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముత్నూర్‌ను ఆదర్శ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయా లని సూచిం చారు.



## రైతులంటే రేవంత్‌రెడ్డికి ఎందుకంతా..
# కడుపుమంట

- రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు కాంగ్రెస్ పార్టీ దిగజారుడుతనానికి నిదర్శనం
- వ్యవసాయం చేయనోడికి ఎన్ని గంటలకు కరెంటు కావాలో ఏం తెలుసు ఏనాడైనా వ్యవసాయం చేశాడా ?
- రైతు వ్యతిరేక కాంగ్రెస్ పార్టీని వచ్చే ఎన్నికల్లో పాతాళంలో పాతిపెట్టాలి



2లో...

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*

వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్ అవసరం లేదని, మూడు గంటలు కరెంటు ఇస్తే సరిపోతుందని టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు ఆపార్టీ దిగజారుడుతనానికి నిదర్శనం అని అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయశాఖ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. వ్యవసాయానికి మూడు గంటలు కరెంటు ఇస్తే సరిపోతుందని టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలకు నిరసనగా టీఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్, మంత్రి కేటీఆర్ ఇచ్చిన పిలుపుమేరకు మంగళవారం మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి నేతృత్వంలో నిర్మల్ రూరల్ మండలం న్యూపోచంపాడ్ గ్రామంలోని రైతువేదికలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయానికి కరెంటు ఇస్తలేరు అని రైతులు ఏమైన ఫిర్యాదు చేశారా ? అని రేవంత్‌రెడ్డిని ప్రశ్నించారు.

## సామాన్యులకు అందని ద్రాక్షగా,
# టమాట

దీనికి కృత్రిమ కొరతే ముఖ్య కారణమా...?

పోలీసుల పహారాలో టమాటో అమ్మకాలు

- చేపలు, కోడి మాంసంతో పోటీపడుతున్న ఎర్రని పండు
- రేటు అధికమవ్వడమే అన్నదాతల హత్యలకు కారణమైందా...?
- ఇప్పుడే ఇలా ఉంటే శ్రావణమాసం పరిస్థితి ఏంటి...?

*ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త*

నిత్య వసరాల రేట్లతోనే సతమత వుతున్న పేదలకు, మూలుగుతున్న నక్కపై తాటిపండు పడ్డట్లు, కూరగాయల రేట్లు కూడా అందని ద్రాక్షగా, అందుబాటులో లేకుండా పైపైకి ఎగబాకుతున్నాయి. బోనాల పండుగ సమయం కావడం మరింత ప్రియంగా మారాయి. గతంలో ఎప్పుడు లేనివిధంగా మాంసాహారంతో పోటీపడుతున్న టమాట. దీనికి తోడు మిగితా కూరగాయల రేట్లు కూడా పెరిగాయి. కొనుగోళ్లు లేక మార్కెట్లన్ని వెలవెలబోతూన్నాయి. టమాట కోసమైతే జనం బారులు తీరిన క్యూలైన్లు కనిపిస్తున్నాయి. సినిమా టికెట్ల కోసం, ప్రభుత్వ ఆసుపత్రిలో అవుట్ పేషెంట్లు రిజిస్ట్రేషన్ల కోసం ఉండే క్యూలైన్ చూశాము కానీ కూరగాయల కోసం క్యూలైన్‌లో నిలబడే దుస్థితి దాపురించింది.



2 లో..

## విద్యకు పెద్దపీట వేసిన...
# సీఎం కేసీఆర్



వివరాలు 2 లో..

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :*

రాష్ట్రంలో విద్యకు బీఆర్ఎస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని రాష్ట్ర అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. మంగళవారం నిర్మల్ రూరల్ మండలం అనంతపేట్ గ్రామంలో రూ.3.80 కోట్లతో నిర్మించిన కేజీబీవీ బాలికల పాఠశాల భవనాన్ని మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి ప్రారంభించారు.

- పూర్తిస్థాయిలో మౌళిక వసతుల కల్పన మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి
- అనంతపేట్‌లో కేజీబీవీ బాలికల పాఠశాల భవనం ప్రారంభం
- రూ.3.80 కోట్లతో నూతన కళాశాల భవన నిర్మాణం

# తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల కొరకే..

**- రాష్ట్ర అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి**

నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల కొరకే అని రాష్ట్ర అటవీ, పర్యావరణ, న్యాయ, దేవాదాయశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి అన్నారు. నూతన సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంగళవారం రోజు జిల్లా కలెక్టర్ వరుణ్‌రెడ్డి, ముధోల్ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డిలతో కలిసి మంత్రి సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం




నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రజల కొరకు ప్రవేశపెట్టిందని అన్నారు. ఆయాశాఖల అధికారులు డిఆర్‌డివో, డిటిడివో, ఈఈపిఆర్, డిఈవో మిషన్ భగీరథ, విద్యుత్, తదితర శాఖల సంక్షేమ పథకాల అమలుతీరును అది .కారులను అడిగి తెలుసు కున్నారు. ప్రతీ పథకం జిల్లాకు నిర్దేశించిన లక్ష్యాన్ని ప్రణాళిక బద్ధంగా పూర్తి చేయాలని అన్నారు. ఆయిల్‌ఫామ్ లక్ష్యా లను చేరుకోవాలని సూచించారు. జిల్లాలో ఆయిల్‌ఫామ్ ఫ్యాక్టరీని నిర్మించడం జరుగు తుందని, త్వరలోనే కేటీఆర్ చేతుల మీదుగా భూమిపూజ చేస్తారని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ రాంబాబు, ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి, మున్సిపల్ చైర్మెన్ గంద్రత్ ఈశ్వర్, ఆయాశాఖల అధికారులు పాల్గొన్నారు.

## కడెం ప్రాజెక్టులోకి భారీగా వరదనీరు

కడెం, ప్రభాతవార్త :



నిర్మల్ జిల్లా కడెం ప్రాజెక్టు ఎగువ ప్రాంతంలో గత రాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకఉ కడెం ప్రాజెక్టులోకఇ భారీగా వరదనీరు ప్రవాహం వచ్చి చేరుతుంది. కడెం ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 700 అడుగులు కాగా 7.603 టిఎంసీల సామర్థ్యంకి గాను ప్రస్తుతం నీటి మట్టం 688.750 అడుగులు, 5.011 టిఎంసీలలో కొనసాగుతోంది. ఇన్‌ఫ్లోగా ప్రాజెక్టులోకి 1464 క్యూసెక్కుల వరదనీరు ప్రాజెక్టులోకి చేరుతోంది. ఇన్‌ఫ్లో పెరుగుతున్న కారణంగా వరద గేట్లు తెరిచే అవకాశం ఉన్నందున కడెం ప్రాజెక్టు దిగువ ప్రాంత రైతులు, ప్రజలు, పశువుల కాపరులు గోదావరి పరివాహక ప్రాంతాలకు వెళ్లకూడదని ఇరిగేషన్ అధికారులు సూచించారు.

## ఖానాపూర్‌లో టిఫిన్ బైటక్ కార్యక్రమం

**- హాజరైన రమేష్ రాథోడ్**

ఖానాపూర్, ప్రభాతవార్త :

బీజేపీ రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు మంగళవారం టిఫిన్ బైటక్ కార్యక్రమాన్ని ఖానాపూర్ పట్టణంలోని పార్క్ వద్ద నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఖానాపూర్ అసెంబ్లీ బీజేపీ నేత రమేష్ రాథోడ్ హాజరయ్యారు. భారీగా తరలివచ్చిన బీజేపీ శ్రేణులకు రమేష్ రాథోడ్, బీజేపీ పార్టీ రాబోయే ఎన్నికల్లో గెలిచేలా కృషిచేయాలని పిలుపునిచ్చారు. భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సూచించారకు.

**బీజేపీలో భారీగా చేరికలు...**

ఖానాపూర్ పట్టణంలో మంగళవారం యువకులు భారీ సంఖ్యలో బీజేపీలో చేరారు. ఖానాపూర్ అసెంబ్లీ నేత రమేష్ రాథోడ్ యువతకు బీజేపీ కండువాకప్పి బీజేపీలోకి ఆహ్వానించారు. యువత నరేంద్రమోడీ నాయకత్వంలో దేశం కోసం, ధర్మం కోసం ముందుకు రావడం శుభసూచకమని పేర్కొన్నారు. ఖానాపూర్‌లో బీజేపీ గెలుపును ఎవ్వరూ ఆపలేరని రాథోడ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు నాయిని సంతోష్, ఖానాపూర్ మాజీ సర్పంచ్ ఆకుల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి దేశాయ్ రాము, సీనియర్ నాయకులు తోకల బుచ్చన్న, దాదేమల్లయ్య, నల్ల రవీంధర్‌రెడ్డి, బాషెట్టి శివ, గోస్కుల మల్లేష్, గడ్డం రవీంధర్ రెడ్డి, అనిల్‌రావు, మదిరె శ్రీనివాస్, యెనుగందుల రవి, జీవన్, తదితరులు పాల్గొన్నారు.



## వర్షంలోనూ కొనసాగిన ఆప్ 2వరోజు బస్తీబాట కార్యక్రమం

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



ఆమ్ ఆద్మీ పార్టీ నిర్మల్ జిల్లా కో ఆర్డినేటర్ సయ్యద్ హైదర్ ఆధ్వర్యంలో మంగళవారం రోజు శాంతినగర్ కాలనీలో ఆప్ నాయకులతో కలిసి ఆయన బస్తీబాట కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భగా భారీ వర్షంలో సైతం ఆప్ నాయకులతో కలిసి సయ్యద్ హైదర్ ఇంటింటికి తిరుగుతూ, వారితో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాలనీలోని ప్రజలు తమ సమస్యలను తెలిపారని, వెంటనే స్పందించి నిర్మల్ మున్సిపల్ కమీషనర్‌తో ఫోన్లో మాట్లాడి వెంటనే సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేయడం జరిగిందన్నారు. రాజకీయాల్లో మార్పుకోసమే ఢిల్లీ కేంద్రంగా ఆప్ ఆవిర్భవించిందని, ప్రజాదరణతో అధికారం చేజిక్కించుకుందని గుర్తుచేశారు. రాష్ట్రంలోనూ పార్టీని ప్రజలు ఆదరిస్తుండడం విశేషమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ టౌన్ కన్వీనర్ ద్యావరశెట్టి రవీంధర్, కో కన్వీనర్ సాయికుమార్, మహిళా వింగ్ షబానా బేగం, తిరుమల, సంగీత, టౌన్ మైనార్టీ కన్వీనర్ సోఫి మహమ్మద్ ఇమ్రాన్, అలీషా, మహమ్మద్ అలీఖాన్, ఆప్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## డ్రైడే పై అవగాహన కల్పించిన మున్సిపల్ ఫ్లోర్ లీడర్

ఖానాపూర్, ప్రభాతవార్త :



ఉదయం డ్రై డే కార్యక్రమంలో భాగంగా ఖానాపూర్ పట్టణంలోని 11వ వార్డులో మంగళవారం రోజు ఇంటింటికి వెళ్లి ప్రజలకు నిలువ ఉన్నటువంటి నీటిని ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు ఆ వార్డు కౌన్సిలర్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ రాజురా సత్యం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఎటువంటి అనారోగ్యానికి గురికాకుండా ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వర్షాకాలంలో ఇంటిలో గల అనేకరమైన పనికిరాని వస్తువులను తొలగించాలని అన్నారు. కుటుంబ సభ్యులు ఎటవుంటి అనారోగ్యానికి గురికాకుండా చూసుకోవాలని అది మన ప్రతీ ఒక్కరి బాధ్యత అని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ డిపార్ట్‌మెంట్ నారాయణ, ఆశా వర్కర్ సునీత, సిబ్బంది పాల్గొన్నారు.

నిర్మల్ వార్త

## ఇథనాల్ ఫ్యాక్టరీని నిలిపివేయాలని శ్రీహరిరావుకు రైతుల వినతి

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



గుండంపల్లి దిలావర్‌పూర్ గ్రామాల మధ్య నిర్మాణం అవుతున్న ఇథనాల్ ఫ్యాక్టరీని నిలిపివేయాలని ఆయా గ్రామాల ప్రజలు ఉద్యమనేత, నిర్మల్ కాంగ్రెస్ నాయకులు కూచాడి శ్రీహరిరావుని కలిసి వినతిపత్రం అందజేసి ఆయనకు మద్దతు కోరారు. ప్రజల ప్రాణాలను ఆరోగ్యానికి, పర్యావరణానికి హానికరమైన ఫ్యాక్టరీని మూసివేసేందుకు మా సంపూర్ణ మద్దతు ఉంటుందని కూచాడి శ్రీహరిరావు తెలియజేశారు.

## తెలంగాణలో గ్రామాల అభివృద్ధి శూన్యం

కడెం, ప్రభాతవార్త :



ఏరి కోరి తెచ్చుకున్న తెలంగాణలో అభివృద్ధి శూన్యం అని ఖానాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు పెందూర్ ప్రభాకర్ కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బరుపటి రమేష్ వర్మల అన్నారు. మంగళవారం కడెంలో స్థానిక కాంగ్రెస్ నాయకులతో మాట్లాడుతూ బంగారు తెలంగాణ అని కేసీఆర్ ప్రభుత్వం బాకీల తెలంగాణ చేసింది అని గ్రామాల్లో తాగునీరు మురికి నీరు వస్తుందని దానివల్ల ప్రజలు రోగాలబారిన పడుతున్నారని, వాటిపై చర్యలు తీసుకోవాలని అన్నారు. అలాగే పారిశుద్య కార్మికుల సమస్యలు తీర్చి వెంటనే వారికి వేతనాలు పెంచి విధుల్లోకి తీసుకోవాలని, గ్రామాల్లో చెత్త, డ్రైనేజీ వ్యవస్థని మెరుగుచేయాలని ప్రభుత్వంని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు పొద్దుటూరి సతీష్‌రెడ్డి, కడెం గ్రామ అధ్యక్షులు రహీమ్, మండల నాయకులు సత్యంచారి, రాజన్న, శిరజ్ ఉద్దిన్, షేక్ నిజం, మంగం విషంరావు, శేషు తదితరులు ఉన్నారు.

## నిర్మల్ జిల్లాకు బదిలీపై వచ్చిన పది మంది ఎస్సైలు

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



బాసర జోన్ 2 పరిధిలోని ఆదిలాబాద్, జగిత్యాల, నిజామాబాద్ జిల్లాలోని నిర్మల్ జిల్లాకు బదిలీపై వచ్చిన పది మంది ఎస్సైలను జిల్లా ఎస్పీ క్యాంపు కార్యాలయంలో జిల్లా ఎస్పీ ప్రవీణ్ కుమార్ వారికి రిపోర్టును అందజేయడం జరిగిందన్నారు.

04ATP18_04ATP18.qxd 18-07-2023 PM 11:16 Page 1



# .ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఫుడ్‌పాయిజన్

## - విద్యార్థులను హుటాహుటిన ప్రభుత్వాసుపత్రికి తరలించిన ఉపాధ్యాయ సిబ్బంది - మా పిల్లలకు ఏమైనా జరిగితే బాధ్యులు ఎవరని తల్లిదండ్రుల ఆవేదన - విద్యార్థుల తల్లిదండ్రులకు ఎందుకు సమాచారం ఇవ్వలేదని ఆసుపత్రి వద్ద ఆందోళన - మధ్యాహ్నం భోజనం లోపంవల్లనే ఇలా అని తల్లిదండ్రుల ఆగ్రహం


విద్యార్థులకు సూచనలు ఇస్తున్న వైద్యాధికారి వేణు


విద్యార్థినులను ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకుంటున్న ఎంపిపి


ఆందోళన చేస్తున్న విద్యార్థినుల తల్లిదండ్రులు

శెట్టూరు, జులై 18 ప్రభాతవార్త
మండల పరిధిలోని కనుకూరు గ్రామంలో జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో చదువకునే విద్యార్థులకు మధ్యాహ్న భోజనం చేసిన తర్వాత 7వ తరగతి చదువు తున్న విద్యార్థులకు ఫుడ్ పాయి జన్ అవ్వడంతో 15 మంది విద్యార్థులకు ఒంటిపై దొద్దర్లు రావడం, కళ్లు తిరగడం, వాంతులు కావడం లాంటి తక్షణాలు కనిపించడం తోవిద్యార్థులను ప్రధానోపాధ్యాయులు సుధ 108 సహాయంతో శెట్టూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ ఉన్న ఆరోగ్య సిబ్బంది డాక్టర్ భవా ని విద్యార్థులకు ప్రథమ చికిత్స చేశారు. ఎవ్వరికీ ఎలాంటి ప్రమాదం జరగ లేదు అంతటితో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఊపిరి పీల్చుకున్నారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులు ఆసుపత్రి వద్ద చేరుకుని ఆందోళన చేశారు. మా పిల్లలకు మధ్యాహ్న భోజనం సరిగా లేనందునే పిల్లలకు ఈ పరిస్థితి ఎదురైందని ఎటువంటి సమాచారం ఇవ్వకుండా మా పిల్లలను ఆసుపత్రికి తరలించడంలో అంతర్యమేమి అని సంబంధిత సిబ్బందిపై మండిపడ్డారు. విద్యార్థులు భయాందోళనకు గురవ్వటం వల్ల తల్లిదండ్రులు విలపించారు. దీనంతటికీ మ ఉఖ్య కారణం ఒక్క మధ్యాహ్న భోజనమే నాని ముందు వారిని తొలగించాలని పలు మార్లు మధ్యాహ్న భోజన నిర్వహకులను హెచ్చరించినా ఆనిర్వహకుల భోజనం వండటంలో నిర్లక్ష్యం చేస్తున్నారని వారిపై తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు తల్లిదండ్రులు మండిపడ్డారు. ముగ్గురు నలుగురు విద్యార్థులకు మాత్రమే చిన్నపాటి లక్షణాలు ఉన్నాయని ఎవరికీ ఎటువంటి ప్రమాదం లేదని వైద్యాధికారి డాక్టర్ వేణు, కార్తికేయ తెలిపారు. విద్యార్థులకు అనుక్షణం పర్యవేక్షిస్తామని ఎలాంటి అపఘాతం జరగకుండా చర్యలు తీసుకుంటామని యంఈఓ శ్రీధర్ తెలిపారు. స్థానిక ఎంపిపి లక్ష్మీదేవి, సోమనాథ్‌రెడ్డి, ఆసుపత్రి దగ్గరకు చేరుకుని పరిస్థితిపై వైద్య అధికారిని అడిగి తెలుసుకోవడం జరిగింది. విద్యార్థులకు మెరుగైన చికిత్స అందించాలని వైద్య అధికారులను ఆదేశఇంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సిపి గ్రామ ఇన్‌చార్జ్ హరినాథరెడ్డి, గ్రామ సర్పంచు ఎంపిటిసి, విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తులు ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపకులు బ్రహ్మయ్య, మాదిగ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జగనన్నతోనే రాష్ట్రాభివృద్ధి - ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి

గుత్తి, జూలై 18 ప్రభాతవార్త
ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. మండలంలోని కొజ్జేపల్లి గ్రామంలో మంగళవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వైవిఆర్‌తో పాటు నాయకులను ఎద్దుల బండిపై ఊరేగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి మాటాడుతూ జగన్ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తుంటే ఓర్వలేని చంద్రబాబు దుష్ప్రచారానికి పాల్పడుతున్నారని విమర్శించారు.
ప్రస్తుతం అవే సంక్షేమ పథకాలను అమలు చేస్తామని పేర్కొనడం హాస్యాస్పదమని ఆయన ఎద్దేవా చేశారు. సమస్యలు ఏవైనా వుంటే వాలంటీర్ల ద్వారా జగనన్న సురక్ష కార్యక్రమంలో నమోదు చేసుకోవాలని సూచించారు. తమ ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో 98 శాతం పూర్తి చేసిందన్నారు. ప్రభుత్వం అమ లు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి వారికి వివరించారు. మరోదఫా జగన్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు వైస్ చైర్‌పర్సన్ నైరుతిరెడ్డి, మార్కెట్‌యార్డుచైర్మన్ సునీల యాదవ్, సర్పంచు మహాలింగ, ఎంపిపి విశాలాక్షి, జెడ్ టిపిటిసి రాధికా యాదవ్, తహ శీల్దార్ మహబూబ్ బాష, ఎంపిడిఒ శ్రీనివాసులు, వైకాపా మండల ఇన్‌చార్జ్ శ్రీనివాసరెడ్డి, కన్వీనర్ గోవర్ధన్‌రెడ్డి, మాజీ జెడ్‌పిటిసి ప్రవీణ్ కుమార్, మాజీ మార్కెట్ యార్డుచైర్మన్ మల్లయ్య యాదవ్, బూత్ కన్వీనర్ రంగస్వామి, వార్డు ఇన్‌చార్జ్ దస్తగిరి, సంబంధిత అధికారులు, ఎంపిటి సిలు, కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, తదిత రులు పాల్గొన్నారు.


ఎమ్మెల్యే వైవిఆర్‌ను ఊరేగిస్తున్న దృశ్యం

# సచివాలయ వ్యవస్థతో ప్రజల వద్దకే పథకాలు

## - జగనన్న సురక్ష పేదలకు రక్ష - రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డి


మాట్లాడుతున్న ఆలూరు సాంబశివారెడ్డి


కార్యక్రమానికి హాజరైన లబ్ధిదారులు


లబ్ధిదారులకు ధృవీకరణ పత్రాలు అందజేస్తున్న ఆలూరు సాంబశివారెడ్డి

శింగనమల, జులై 18 ప్రభాతవార్త
సచివాలయ వ్యవస్థతో ప్ర జల వద్దకే పథకాలు అంది స్తు న్నామని రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారులు ఆలూ రు సాంబశివారెడ్డి పేర్కొన్నా రు. మంగళవారం మండలకేంద్రంలోని గ్రామ సచివాలయం వద్ద నిర్వహించిన జగన న్న సురక్ష కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా అర్హులైన లబ్ధిదారులకు ఆయన ధృవీకరణ పత్రాలు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నేడు ఇంటి వద్దకే వచ్చి సచివాలయసిబ్బంది 11 రకాల ధృవీకరణ పత్రాలను ఉచితంగా అంది స్తున్నారని జగనన్న సురక్ష కార్యక్రమం పేదలకు రక్ష అని ఆయన పేర్కొ న్నారు. గతంలో వివిధ ధృవీకరణ పత్రాల కోసం మండల కేంద్రాల చుట్టూ ప్రజలు తిరి గారని, అయితే నేడు అటు వంటి పరిస్థితి లేదని, గ్రామ సచి వాలయ పరిధిలో అన్ని ధృవీకరణపత్రాలు ఉచితంగా అందివ్వడం జరుగు తోందన్నారు. ఈ సందర్భంగా 350 ధృవీకరణ పత్రాలు లబ్ధిదారులకు అందించారు. రానున్న కాలంలో ఎన్ని కలు వస్తున్నాయని, కొందరు ప్రజలను మభ్య పెట్టే ప్రయత్నం చేస్తున్నాని, మంచి చేస్తున్న ప్రభుత్వానికి ప్రజలు అండగా ఉండాలని, మరోసారి జగన న్నకు అండగా అందరం నిలబడదామన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షులు బొమ్మనశ్రీరామిరెడ్డి, సింగనమల మార్కెట్‌యార్డు చైర్మన్ భీమిరెడ్డి సునీత, రైతు విభాగం జిల్లా కార్యదర్శి ఎన్‌వి.నారాయణ, ఎంపిపి యోగేశ్వరి, గ్రామ సర్పంచు నాగమునెమ్మ, వైస్ ఎంపిపి విజయ, తహశీల్దారు ఈశ్వరమ్మ, ఎంపిడిఓ నిర్మలాకుమారి, ఎంపిటిసి -2 ఉమా, పంచాయితీ కార్యదరి రామాంజి నేయులు, విఆర్ఓ లు ఎరితాత, కోఆప్షన్ మెంబర్ అలీ, జేసిఎస్ కన్వీనర్ వెంకటరమణ, చెన్నకేశవులు, రవినాయక్, వైకాపా నాయకులు మదురేపల్లి రవీంద్రనాథ్‌రెడ్డి, నూర్‌మహ్మద్, నాగవర్ధన్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, శివశం కర్‌రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నైతిక విలువల గల వ్యక్తి మాజీ ముఖ్య మంత్రి ఉమెన్ చాందీ

## - ఉమెన్ చాందీ మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

అనంతపురం,క్లాక్‌టవర్ జూలై 18,ప్రభాతవార్త: జాతీయ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రెండు నిమిషములు మౌనం పాటిస్తూ నివాళులర్పించడం జరిగి ంది. ఏపీ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మాజీ పీసీసీ అధ్యక్షులు డాక్టర్ శైలజనాథ్ మాట్లాడుతూ భారదేశ రాజకీయనాయకుల్లో నైతిక విలువలు గల ఏకైక వ్యక్తి,ప్రజా నాయకుడు కేరళ మాజీ ముఖ్య మంత్రి ఉమెన్ చాందీ అని ఆయన మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని,వారి ఆత్మకు శాంతి ఆ భగవంతుడు ప్రసాదించాలని కోరడమైనది.ఉమెన్ చాందీ కేరళ రాష్ట్రంలో 2004 నుండి 2006 వరకు,తిరిగి 2011 నుంచి 2016 వరకు ముఖ్య మంత్రిగా పనిచేశార న్నారు.2018వ సంవత్సరంలో ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా కూడా ఎంపికయి కాంగ్రెస్ పార్టీకి ఎనలేని సేవలు అందించారు.ప్రస్తుతం కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులుగా ఉన్నారని చెప్పారు.నాలుగు దశాబ్దాలుగా రాజకీయాలలో ఉన్న ఉమెన్ చాందీ 12 సార్లు ఎమ్మెల్యేగా గెలచి ఆ రాష్ట్ర ప్రజలకు ఎనలేని సేవలు అందించా రన్నారు. ఆయనకు ఆయన కుటుంబానికి తన ప్రాగాడ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ సంతాప సభ కార్యక్రమంలో అనంత పురం జిల్లా డిసిసి అధ్యక్షులు బండ్లపల్లి ప్రతాప్‌రెడ్డి,రాష్ట్ర మైనార్టీ అధ్య క్షులు దాదాగాంశీ,జిల్లా ఉపాధ్యక్షులు కాపు గాజుల వాసు, రాష్ట్ర పీసిసి అధికార ప్రతినిధి శివశంకర్ యాదవ్,జిల్లా ఓబిసి అ ధ్యక్షులు రామ్ చరణ్ యా దవ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పరమేశ్వర్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కడియాల పకృద్ధిన్, జిల్లా నాయకులు ఎం.ఎం.డి. ఇమామ్, గార్లదిన్నె మండల కన్వీనర్ ఓబిరెడ్డి,నగర మైనార్టీ అధ్య క్షులు శర్మస్ వలి,ఎన్.ఎస్. యూ.ఐ నగర అధ్యక్షులు నిశాంత్‌రెడ్డి, జాఫర్ తదితర నాయకులు, కార్యక ర్తలు, అభిమానులు సంతాప సభలో పాల్గొని ఉమెన్ చాందీకి ఘన నివాళులర్పించడం జరిగింది.


ఉమెన్ చాందీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

# ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలను అందించడమే జగనన్న లక్ష్యం

## - ఎమ్మెల్మే మాలగుండ్ల శంకర నారాయణ

గోరంట్ల,జూలై,18,ప్రభాతవార్త: ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందించడమే జగనన్న లక్ష్యంమని ఎమ్మెల్యే శంకర నారాయణ పేర్కొన్నారు. మంగళవారం పాలసముద్రం గ్రామంలో సర్పంచ్ గంగప్ప, ఎంపీపీ ప్రమీల మూర్తి సోమలపల్లి రాము,షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ ఫక్రోద్దిన్ సచివాలయ కన్వీనర్ గోవిం దరెడ్డి,శ్రీనివాసరెడ్డిల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మాలగుండ్ల శంకర నారాయణ అధ్యఓతన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు.ఈ సం దరబంగా స్థానిక ప్రజా ప్రతినిధులు ప్రజలు ఎమ్మెల్యేకు అపూర్వ స్వాగతం పలికి పూల మాలలతో సత్కరించి, శాలువాలతో సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం గతంలో ఎప్పుడు లేని విధంగా ముఖ్య మంత్రి జగనన్న అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి పారదర్శకంగా ఆమలు చేస్తున్నారని, ఎన్నికల్లో ఇచ్చిన హామిలలో 99 శాతం పైగా నెరవేర్చడంతో పాటు ఇవ్వని హామిలను సైతం అమలు చేస్తూ పేదలపై చిత్తశుద్ధిని నిరూ పించుకున్నారు .ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ పరంగా లబ్ధి చేకూరాలన్నదే ముఖ్య మంత్రి ఆశయమని,ఇలాంటి సంక్షేమ పథకాలు అందిస్తున్న ముఖ్య మ ంత్రి జగన్మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్య మంత్రిని చేసుకోవాల్సిన అవ సరం మనపై ఉందని, అం దుకే వచ్చే సార్వ త్రిక ఎన్ని కల్లో జగనన్నను ఆశీర్వదించి వైసీపీ ప్రభుత్వానికి పట్టం కట్టాలని గ్రామ ప్రజలను కోరా రు.ఈ కార్యక్రమంలో జడ్పి టిసి పాలే జయరాం నాయ క్,అగ్రి అడ్వైజర్ కమిటి చైర్మన్ పోతుల రామ కృష్ణారెడ్డి, మ ండల కన్వీనర్ లక్ష్మినరసప్ప, సచివాలయ కన్వీనర్ నరసింహారెడ్డి, (సమర), పట్టణ కన్వీనర్ ధనుంజయరెడ్డి, సర్పంచ్ సరోజ నాగే నాయక్,నార్సింపల్లి శివారెడ్డి,బుల్లెట్ బాబు, పాటూరి లక్ష్మిరెడ్డి సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు,వైసీపీ నాయకులు, కార్య కర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


వికలాంగునితో యోగక్షేమాలు తెలుసు కుంటున్న ఎమ్మెల్యే

# సురక్ష సామాన్య ప్రజలకు రక్ష..జెడ్పీ సిఈఓ


మాట్లాడుతున్న సిఈఓ భాస్కర్‌రెడ్డి


ధృవీకరణ పత్రం అందిస్తున్న నాయకులు, అధికారులు

డి.హిరేహాళ్ జులై 18 ప్రభాతవార్త
రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష సామాన్య ప్రజలకు సానుకూలంగా ఉందని జెడ్పీ సిఈఓ భాస్కర్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం డి.హిరేహాళ్ మండలంలోని మురడి, ఎం.హనుమాపురం గ్రామ పంచాయతీల పరిధిలో ఇన్‌ఛార్జ్ ఎంపీడీఓ భాస్కర్‌బాబు అధ్యక్షతన నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో జెడ్పీ సిఈఓ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రతి ఒక్కరికి వ్యక్తి గతంగా ఎంతో మేలు జరుగుతోందని లబ్ది దారులకు అవసరమైన ధృవీకరణ పత్రాల కోసం గ్రామీణ ప్రాంతాల నుండి మండల కేంద్రంకు వెళ్ళ కుండా అధికారులు ప్రజల వద్దకు వచ్చి అందించడం జరుగుతోందన్నారు. ప్రజలు జగనన్న సురక్ష కార్యక్రమంను సద్వినియోగం చేసుకుని తమ సమస్యలు పరిష్కరించుకోవాలని దీని వల్ల తమ దైనందిన కార్యర్కమాలకు ఎలాంటి ఆటంకం జరుగదని ఆయన సూచించారు. అనంతరం వైకాపా మండల కన్వీనర్ వన్నూరుస్వామి మాట్లాడుతూ నిరుపేదల ముంగిటకే పాలన అందించి ఎలాంటి ఖర్చు లేకుండ వారి సమస్యల పరిష్కారంకు మార్గం సుగమం చేయాలన్న తలంపుతోనే మన సి.ఎం. జగనన్న సురక్ష కార్యక్రమం ఏర్పాటు చేశారని ఆయన తెలిపారు. సి.ఎం. ఆలోచనలకు అనుగుణంగా సామాన్య ప్రజలే కాకుండా అన్ని వర్గాల ప్రజలు సురక్ష క్యాంపులకు హాజరై ఎంతో ఆశక్తిగా పాలనా పరమైన పలువిషయాలు తెలుసుకుంటు తమ సమస్యలను పరిష్కరిం చుకుంటున్నారని ఆయన చెప్పారు. ఏ గ్రామ పంచాయతీలో సుర క్ష క్యాంపులకు నిర్వహించినా ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఆయా శాఖల అధికారులతో తమ సమస్యలపై చర్చించడం లాంటి వాటితో కార్యక్రమంకు విసేష స్పందన లభిస్తోందని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో తహశిల్దార్ ఈశ్వర్‌రెడ్డి, డి.టి. బసవకుమార్, మండల ప్రజా పరిషత్ పాలనాధికారి బలరాంరావు, సర్పంచిలు గంగప్ప, బి.కృష్ణ వేణి, శ్రీనివా సురెడ్డి, మల్లికా ర్జున, ఉపసర్పించి ఆనంద్, మండల సచివాలయ కన్వీనర్ రాళ్ళ తిమ్మారెడ్డి, రాయదుర్గం మార్కెట్‌యార్డ్ ఛైర్మెన్ బోజరాజు నాయక్, పాఠశాల ఛైర్మెన్ తొండ వెంకటేశులు, యాదవ సంఘం అధ్యక్షులు సురేష్ యాదవ్, వైకాపా నాయకులు శివరామరెడ్డి, పాటిల్ సందీప్‌రెడ్డి, బీమరెడ్డి, ప్రకాష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ కాలనీలోని ప్రదాన సమస్యలను పరిష్కరిస్తాం - ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామి

అమరాపురం,జూలై 18,ప్రభాతవార్త: మండల కేంద్రంమైన అమరాపురం నందు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఇందిరమ్మ కాలనీ యందు మంగళవారం జరిగింది.ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే డాక్టర్ తిప్పేస్వామితో పాటు వక్కలిక కార్పొరేషన్ చైర్‌పర్సన్ డాక్టర్ నళిని విచ్చే శారు.ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం నుండి ఆ కుటుంబానికి అందించిన సంక్షేమ పథకాలను వివరించారు.అమరాపురం ఇందిరమ్మ కాలనీ యందు ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తుండగా మహిళలు ప్రధానంగా కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ లేక మురికి నీరు సీసీ రోడ్ల పైన ప్రవహిస్తున్నట్లు మండల కేంద్రంలో ఉన్న చికెన్ సెంటర్ల యజమానులు వ్యర్త పదార్థాలను కాలనీకి వచ్చే కాలి బాట మరియు ప్రధాన రోడ్డు ప్రక్క వేయడంతో వచ్చే ప్రజలకు దుర్వసన వేదజల్లుతున్నట్లు దీనిని అరికట్టాలని ఆదే విధంగా సీసీ రోడ్డు ఏర్పాటు,శ్రీరామిరెడ్డి త్రాగునీటి వ్యవస్థ ఏర్పాటు వంకపై కల్వర్టు నిర్మాణం చేపట్టాలని మహిళలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు.ఈ సందర్భంగా తక్షణం చికెన్ సెంటర్ యజమానులకు ఈ ప్రాంతంలో వ్యర్థ పదార్థాలను వేయకుండా అరికట్టాలని ఈఓ భాస్కర్‌కు ఎమ్మెల్యే సూచించారు. ప్రతి కుటుంబానికి చేయుతనందించాలనే లక్ష్యంతో కృషి చూస్తున్నట్లు సచివాలయం సిబ్బంది,వాలంటీర్లు ప్రత్యేక చోరవ తీసుకొని ప్రజల సమస్యలను పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధతీకోవాలని కోరారు .రాష్ట్రంలో అభివృద్ధి జరగాలంటే జగన్‌మోహన్‌రెడ్డిని మరల ఆశార్వదించాని ఆయన కోరారు.ప్రజలకు అన్ని విధాల సేవ చేస్తున్న జగన్‌కు అండగా నిలవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమం నందు వ్యవసాయ అధికారి మంజునాథ్,హౌసింగ్ ఏఈ గణేష్, ఈఓ భాస్కర్, వెలుగు ఎపిఎం తిప్పన్న, వెలుగు సీసీ సన్నప్ప, జడ్పిటిసి స్వారక్క నరసింహమూర్తి,ఎంపీపీ ఈరన్న,వైస్ ఎంపీపీలు కృష్ణమూర్తి, రంజిత్‌కుమార్,మండల జెసిఎస్ కన్వీనర్ కెంకెర శ్రీనివాసరెడ్డి,యువ నాయకుడు రాజశేఖర్,టెక్నికల్ అసిస్టెంట్ కాచికుంట వెంకటేష్,సిఎసిఎస్ అధ్యక్షులు చిక్కన్న,ఎంపిటిసి నాగభూషన్,వైకాపా నాయకులు త్రిలోక్‌నాథ్,సిద్దప్ప, నారాయణ, జె.కె. మూర్తి, లాయర్ సురేష్, డైరెక్టర్లు చిక్కన్న,శివకుమార్,ఆగ్రహారం రాజు, గాదీరప్ప, సీనియర్ నాయకుడు పెలుబండ ప్రసాద్, కెంచప్ప, డిలర్లు, శివకుమార్, మంజు, ఆలయ కమిటీ చైర్మన్ మంజునాథ్,తిప్పేస్వామి, ఉదుగూరు శివ, అంబరీష్ బాబు,సురేష్, శివరం మంజునాథ్,డిలర్ దిప్పేస్వామి ,గ్రామ కార్యదర్శి ఉషా,వెల్ఫేర్ అసిస్టెంట్ శివన్నలతో పాటు సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు. ఎస్ఐ వె ంకటేశ్వర్లు తమ సిబ్బందితో గట్టి బందోబస్తు నిర్వహించారు.


గడప గడప కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

# పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు - ఎమ్మెల్యే డా.పివి.సిద్దారెడ్డి

కదిరి, జులై 18 ప్రభాతవార్త
పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందజేస్తున్న ఘనత ముఖ్య మంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఎమ్మెల్యే డా.పివి. సిద్దారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని శివాలయం కాలనీ, 19వ వార్డు సచివాలయ పరిధిలోని పలు కాలనీల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రభుత్వం ముద్రించిన సంక్షేమ కరపత్రికలను అందజేశారు. ఈ సందర్భంగా మీడియాతో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిప్రవేశ పెట్టిన సం క్షేమ పథకాలు ప్రజలకు చేరువయ్యాయన్న ఉద్దేశ్యంతో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నామని ప్రజల నుంచి అపూర్వమైన స్పందన లభిస్తోందని తెలిపారు. గ్రామ/వార్డు సచివాలయ వ్యవస్థ ద్వారా వాలెంటీర్ ద్వారా అర్హులైన లబ్ధిదారులకు నేరుగా సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేస్తున్నామన్నారు. వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గతంలో ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు పరుస్తున్నామ న్నారు. జగన్ మోహన్‌రెడ్డి చేస్తున్న అభివృద్ధి, అమలు పర్చిన సంక్షేమ పథకాలను చూసిచంద్ర బాబు నాయుడు ఓర్వలేక వారి అనుచరుల ద్వారా బుర దజల్లే కార్యక్రమాలు చేస్తున్నారని ఆరో పించారు. ప్రజలు అన్నింటినీ గమనిస్తున్నారని, వచ్చే ఎన్ని కల్లో మరోసారి బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ నజిమున్నీసా సాధిక్, వైకాపా మాజీ సమన్వయ కర్త ఇస్మాయిల్, కమిషనర్ శ్రీహరిబాబు, స్థానిక కౌన్సిలర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.


ప్రజా సమస్యలు అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే సిద్దారెడ్డి

# ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం అభినందనీయం

## - నగర మేయర్ మహ్మద్‌వసీం

అనంతపురం, జులై 18 ప్రభాతవార్త
ఆపదలో ఉన్న వారిని దాతలు ముందుకు వచ్చి ఆదుకోవడం చాలా అభినందనీయమని అనంతపురం నగర మేయర్ మహ్మద్ వసీం సలీం అన్నారు. మంగళవారం మేయర్ వసీం క్యాంపు కార్యాలయంలో నోబుల్ హెల్పింగ్ హ్యాండ్స్ వారు అందజేసిన 99 వేల రూపాయలను మున్నా నగర్‌కు చెందిన షేక్ మామ జిగినికి, కుటుంబ సభ్యులకు అందజేశ్రారు. మున్నా నగర్‌కు చెందిన ఆటో డ్రైవర్ దాదాపీర్ తన కూతురు షేక్ మామా జిగినికి ఫ్యాన్కో అనిమీయాతో బాధపడుతుండడంతో రూ.20 లక్షలు ఖర్చు అవుతుందని డాక్టర్ తెలిపారు. ఆర్డిటి ద్వారా ఇప్పటికే ఐదు లక్షలు, ఆరోగ్యశ్రీ ద్వారా 10 లక్షలు వైద్యానికి అయ్యే ఖర్చులు ఇచ్చారు. ఇంకా అవసరమైన వైద్య ఖర్చులకు దాతలు ముందుకు వచ్చి సహ్రాయం అందజేయడం చాలా సంతోషమన్నారు. ఆటో తోలుకుంటున్న దాదాపీర్ కుటుంబం గడవడమే కష్టంగా ఉందని తన కూతురికి వైద్యం చేయించడం చాలా ఇబ్బందిగా ఉందని నోబుల్ హెల్పింగ్ హ్యాండ్స్‌లను సంప్రది ంచడంతో వారికి తోచిన సహాయం అందజేశారు. ఇంకా దాతలు ఎవరైనా సహాయం చేయాలనుకుంటే దాదాపీర్ ఫోన్ నెంబర్ 990870 8236కు సంప్రదిం చాలని వారు వేడుకున్నారు.



సహాయం అందజేస్తున్న దృశ్యం

# జగనన్నకు చెబుదాం గ్రీవెన్స్ పరిష్కారంలో శ్రీసత్యసాయి జిల్లాకు ప్రథమ స్థానం

**( మొదటి పేజీ తరువాయి )** ఆయన మాట్లాడుతూ, జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో క్రింద జిల్లాకు సంబంధించి 2,578 గ్రీవెన్స్‌లు రాగా, 2,280 గ్రీవెన్స్‌లు పరిష్కరించి 88% గ్రీవెన్స్‌లో పరిష్కరించడంతో రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. గ్రీవెన్స్‌లను మరింత ఎక్కువ నాణ్యతగా పరిష్కరించాలని, ప్రజల సంతృప్తి మరింత పెరిగేలా పురోగతి చూపించాలన్నారు.గ్రీవెన్స్‌లు రిజెక్ట్ కాకుండా ప్రత్యేక దృష్టితో పరిశీలించాలని, అత్యున్నతస్థాయికి తీసుకెళ్ళిన తన సమస్య పరిష్కారం కాలేదని దరఖాస్తు దారుడు భావించరాదన్నారు. క్షేత్రస్థాయిలో అధికారులంతా గ్రామాల్లోను, హౌస్ హోల్డ్ స్థాయిలో ఈ కార్యక్రమాల అమలుతీరు ఎలా ఉందనేది పరిశీలించాలని, మండల ప్రత్యేక అధికారులు ఫీడ్‌బ్యాక్ ఎలా ఉందో ఖచ్చితంగా తెలుసుకోవాలన్నారు. జగనన్న సురక్ష సంతృప్తికర స్థాయిలో అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ పథకాలు అందుతున్నాయా? లేదా? అనేది పరిశీలనచేయడం జరుగుతోందని, వాలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు ఈ సర్వేలో పూర్తిగా పాల్గొనేల చూడాల న్నారు. క్షే త్రస్థాయిలో సీజన్‌కు అనుగుణంగా సమస్యలు వస్తుంటాయని, వాటి పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. ఆయా శాఖల పరిధిలో సర్వేనిఉప యోగించుకొని శాఖపరమైన యాక్టివిటీలను చేపట్టాలని, అందులో అంశాల ను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురావాలన్నారు. సర్వేలో మన దృష్టికి వచ్చిన వివిధ సర్వీసుల పరిష్కారానికి కృషి చేయాలని, టెక్నాలజీ వల్ల చాలా విషయాలు వేగంగా జరుగుతున్నాయని, ఈ విషయాలపై ప్రజలకు క్యాంపె యిన్ మోడ్‌లో అవగాహన కల్పించాలన్నారు. దీనితో పాటు మరింత వినూ త్నంగా ఏం చేయవచ్చో ఆలోచించాలని, గ్రామసభలు పూర్తీ కావస్తు న్నం దున సమాచారాన్ని పూర్తిగా ఆయా శాఖల పనితీరు మెకరు గుపరుచు కునేందుకు వినియోగించుకోవాలన్నారు. ప్రతి ఇంటిని సర్వే చేసి సమాచా రన్ని సేకరిస్తున్నామని, వచ్చే యేడాది పాటు ఏం చేయాలి?ఏ శాఖ పరిధిలో ఎలాంటి యాక్టివిటిలుచేపట్టవచ్చు, ఏ ప్రాంతంలో ఎలాంటి ప్రత్యేక అవసరాలు ఉన్నాయి? గ్రామాల వారీగా అభివృద్ధి ప్రణాళికలు రూపొం దించుకునేందుకు ఈ సర్వే ఉపయోగపడుతుందన్నారు. జిల్లాలో అభివృద్ధి ప్రణాళికలు సిద్ధమైతే వచ్చే 5 నుండి 10 సంవత్సరాల వరకు అది ఉపయోగపడుతుందని, శ్రీ సత్యసాయి జిఆల్ల కొత్తగా ఏర్పడిందని, ఎక్కడ ఏ అవసరం ఉంది అనేది ఇంటింటికి వతిరిగినప్పుడు తెలుస్తుందని, ఆ ప్రాంతం హౌస్‌హోల్డ్ అవసరాలు ఏంటి అనేది తెలుసు కుంటే మంచి పరిపాలన అందించవచ్చున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ పి.అరుణ్ బాబు మాట్లాడుతూ, జగనన్నకు చెబుదాం, గ్రీవెన్స్‌ల అర్జీలు బియాండ్ ఎస్ఎల్ ఎలోకి వెళ్ళకుండా గడువులోపు నాణ్యమైన పరిష్కారం చూపేందుకు అన్ని విధాలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. జగనన్న సురక్ష కార్యక్ర మానికి సంబంధించి అన్ని సచివాలయాల పరిధిలో షెడ్యూలింగ్ పూర్తీ చేయడం జరిగిందని, జిల్లాలో 3.08 టోకెట్లు రైజ్ చేసి 90 శాతంపైగా సర్వీస్ రిక్వెస్ట్ క్రింద నమోదుచేయడం జరిగిందన్నారు. సర్వీస్ రిక్వెస్ట్‌లను నాణ్యతగా, గడువులోపు పరిష్కరించడంపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. మంగళవారం 36 సచివాలయాల పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, ఇప్పటికే 70 శాతంకుపైగా జగనన్న సురక్ష కార్యక్రమాలు నిర్వహఇంచడం జరిగిందన్నారు. మిగిలిన సచివాలయాల్లో కూడా పక్కాగా జగనన్న సురక్ష కార్యక్రమాన్ని అమలు చేయాలన్నారు. ఈ సమావేశంలో సిపిఓ విజయ్‌కుమార్, ఆర్‌డిఓలు భాగ్యరేఖ, రాఘవేంద్ర, తిప్పేనాయక్, జిల్లా వ్యవసాయాధికారి సుబ్బారావు, డిఆర్‌డిఎ పిడి నరసయ్య, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఇ రషీద్ ఖాన్, డిసిహెచ్ఎస్ డా.ఎం.టి.నాయక్, జిల్లా పరిశ్రమల అధికారి చాంద్‌బాషా, పట్టు పరిశ్రమ శాఖ జెడి పద్మమ్మ, డ్వామా పిడి రామాంజినేయులు, ఎపిఎస్‌పిడిసిఎల్ ఎస్ఇ మోసెస్, పిఆర్‌ఎస్ఇ గోపాల్ రెడ్డి, డిఎంహెచ్ఓ డా.కృష్ణారెడ్డి, జిల్లా ఉద్యాన వన శాఖ అధికారి చంద్రశేఖర్, డిఎఫ్ఓ చంద్రశేఖర్ రెడ్డి, ఐసిడిఎస్ పిడి లక్ష్మికుమారి, ఇన్‌చార్జ్ డిఇఓ మీనాక్షి, సివిల్ సప్లై డిఎం అశ్వర్థనారాయణ నాయక్, హౌసింగ్ పిడి చంద్రమౌళి రడెడ్డి, డిసిఓ కృష్ణా నాయక్, గ్రామ, వార్డు సచివాలయాల నోడల్ ఆఫీసర్ శివారెడ్డి, ఆర్‌డబ్ల్యూ ఎస్ ఎస్ఇ రషీద్‌ఖాన్, జిల్లా వాటర్ సప్లై ఆఫీసర్ రాజశేఖర్ రెడ్డి, పశుసం వర్ధక శాఖ జెడా శుభదాస్, ఎపిఎంఐపి పిడి సుదర్శన్, వివిద శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.


హాజరైన వివిధ శాఖల అధికారులు

# మంత్రి కేటీఆర్ బహిరంగ క్షమాపణ చెప్పాలి

**- కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసన**

**- సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ ఫ్లెక్సీ దహనం**

**వేములవాడ, ప్రభాతవార్త :**

మంత్రి కేటీఆర్ రాహుల్ గాంధీకి వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఆది శ్రీనివాస్ డిమాండ్ చేశారు. రాహుల్ గాంధీపై మంత్రి కేటీఆర్ అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా మంగళవారం పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పిలుపు మేరకు రాజన్న ఆలయం ముందు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేసి సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ కేటీఆర్ మితి మీరిన అహంకారంతో మాట్లాడుతున్నారని, వ్యవసాయం అంటే దండుగ అనే చంద్రబాబు నాయుడు పక్కన ఉండి ఆనాడు మీ నాయనే అన్నారు. మీ సీఎండి ప్రభాకర్‌రావు స్వయంగా వేములవాడలో 24 గంటల కరెంటుపై క్లారిటీ ఇవ్వలేదని, మొన్నటి వరకు పంటలు కొనలేక రైతులను ఇబ్బంది పెట్టింది బిఆర్ఎస్ పార్టీ కాదా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో వేములవాడ రూరల్



కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వకుళాభరణం శ్రీనివాస్, నాయకులు సంగ స్వామి యాదవ్, చిలుక రమేష్ , చంద్రగిరి శ్రీనివాస్‌గౌడ్, కూరగాయల కొముర య్య, కనికరపు రాకేష్, తూము మధు, చిలువేరి శ్రీనివాస్‌గౌడ్, సూగూరి లక్ష్మి నాగభూషణం, తోట లహరి, ఎర్రం రాజు, సోయినేని కరుణాకర్, లింగంపల్లి కిరణ్, మెండె రాజు, నాగుల మహేష్, ఖమ్మం గణేష్, కోలకాని రాజు, మామిడాల శ్రీకాంత్, తంగేళ్ల గణేష్, మర్రిపెల్లి రాజు పాల్గొన్నారు.

# వర్షాలు పడుతున్నందున ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

**- అత్యవసరం అయితే తప్ప బయటకు రావద్దు**

**-డీఎస్పీ నాగేంద్రచారి**

**వేములవాడటౌన్, ప్రభాతవార్త :**



వర్షాకాలం నేపథ్యంలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నందున ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరం అయితే తప్ప బయటకు రావద్దని వేములవాడ డీఎస్పీ నాగేంద్రచారి సూచించారు. ఈ మేరకు మంగళవారం ఆయన మాట్లాడుతూ వర్షాలు పెరిగే అవకాశం ఉందని వాతావరణశాఖ చెబుతుందని, రైతులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. రైతు విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్, విద్యుత్ వైర్లు ముట్టుకోవద్దన్నారు. వర్షం పడడంతో చిన్న పిల్లలు సరదాగా ఆట ఆడడానికి బయటకు వెళ్తుంటారని తల్లిదండ్రులు పిల్లలను గమనిస్తూ ఉండాలని, చెరువుల్లో చేపలు పట్టేవారు జాగ్రత్తగా ఉండాలన్నారు. వాహనదారులు వెళ్లే క్రమంలో స్లిప్ అయ్యే అవకాశాలు ఉంటాయని, హెల్మెట్ తప్పక ధరించాలన్నారు. రోడ్డుపై లోతట్టు ప్రాంతాల్లో నీరు దాటే సమయంలో ఒకసారి కర్రతో లోతు చూసిన తర్వాతే వాహనదారులు వెళ్లాలన్నారు. ఉరుములు మెరుపులు వచ్చే క్రమంలో చెట్ల వద్దకు వెళ్లరాదన్నారు. గ్రామాల్లో పాత ఇల్లు కూలిపోయే దశలో ఇల్లు ఉన్నవారు జాగ్రత్తగా ఉండాలన్నారు. ఫాజుల్‌నగర్, హన్మాజీపేట నక్కవాగు వద్ద జాగ్రత్త వహించాలన్నారు. ఏమైనా ఇబ్బందులు తలెత్తితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలన్నారు.

## వర్షాన్ని లెక్కచేయకుండా వార్డు సుందరీకరణ చేస్తున్న 22వ వార్డు కౌన్సిలర్

**వేములవాడటౌన్, ప్రభాతవార్త :**



వేములవాడ పట్టణంలోని 22వ వార్డు కౌన్సిలర్ ఇప్పపూల అజయ్ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా వార్డులో తిరుగుతూ వార్డు సుందరీకరణ చేపట్టారు. వార్డు ప్రజలకు ఇబ్బంది కాకుండా వర్షాల వల్ల ఇంట్లోకి పాములు ఇతర కీటకాలు పిచ్చిమొక్కలు వల్ల ఇబ్బంది తలెత్తే అవకాశం ఉన్నందున వాటిని దృష్టిలో పెట్టుకొని దగ్గరుండి మున్సిపల్ సిబ్బందితో వార్డు మొత్తం శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా వార్డు ప్రజలను అజయ్‌ను అభినందించారు.

## ఎమ్మెల్యే వ్యాఖ్యలు హాస్యాస్పదం

**- పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట లహరి**

**వేములవాడటౌన్, ప్రభాతవార్త :**



ప్రతిపక్ష నాయకులను మీకు దమ్ముంటే పోటీచేసి నామీద గెలువు లేదంటా నా పక్కనున్న పదిమంది చాలు నిన్ను ఓడించడానికి అని ఎమ్మెల్యే రమేష్‌బాబు మొన్నటి రోజున మాట్లాడిన వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయని పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట లహరి అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వేములవాడ మున్సిపల్ పరిధిలో ఏ వార్డులోనైనా వందరూపాయలు ఖర్చు పెట్టకుండా మనమిద్దరం రాజన్న మీద ప్రమాణం చేసి పోటీలో ఉందాం, ఎవరు గెలుస్తారో చూసుకుందామని సవాల్ విసిరారు. ప్రజలు ఇదంతా గమనిస్తున్నారని రాబోయే రోజుల్లో తగిన గుణపాఠం చెబుతారన్నారు.

## ప్రధానమంత్రి జన్‌ధన్ యోజా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**వేములవాడటౌన్, ప్రభాతవార్త :**



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి జన్‌ధన్ యోజనా పథకాన్ని ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ గ్రామీణ బ్యాంకు రీజినల్ మేనేజర్ సుశాంత్ కుమార్ కోరారు. వేములవాడ పట్టణంలోని తెలంగాణ గ్రామీణ బ్యాంకు శాఖ ఆధ్వర్యంలో వేములవాడ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో మంగళవారం ప్రధానమంత్రి జన్‌ధన్ యోజన పథకం కింద ఖాతాలు తెరిచేందుకు గాను ప్రత్యేక క్యాంపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇట్టి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామీణ బ్యాంకు వేములవాడ బ్రాంచి మేనేజర్ శ్రీనివాస్‌రావు, క్యాషియర్ శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీపూర్‌లో సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

**తంగళపల్లి, ప్రభాతవార్త :**

తంగళపల్లి మండలంలోని లక్ష్మీపూర్ గ్రామంలో బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు నల్లగొండ ప్రవీణ్‌గౌడ్ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను సర్పంచ్ మిట్టపల్లి పద్మ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా లబ్ధిచేకూరడం సంతోషకరమన్నారు. చెక్కులను మంజూరు చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పద్మ జవహర్‌రెడ్డి, ఉపసర్పంచ్ నాయిని వేణు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పడిగల రాజు, అవదూత మహేందర్, ఆర్కుటి మహేష్ యాదవ్, మల్లారం నరేష , ప్రభాకర్, నాగసాని రాజశేఖర్, సాయి కృష్ణ, కృష్ణభగవాన్, అజయ్, శ్రీకాంత్, రాజు, వేణు తదితరులు పాల్గొన్నారు.



## ఉచిత కంటి శిబిరానికి విశేష స్పందన

**కాగజ్‌నగర్ ,ప్రభాతవార్త :**



కాగజ్‌నగర్ పట్టణంలోని కిమ్స్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో కొత్తపల్లి వెంకటలక్ష్మి-చంద్రయ్య మెమోరియల్ సర్వీస్ సొసైటి వ్యవస్థాపక అధ్యక్షుడు, బీజేపి కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్-డాక్టర్ అనిత ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన వచ్చినట్లు వారు తెలిపారు. ఈ శిబిరానికి 15 మంది హాజరు కాగా వారిలో 8 మందిని శస్త్ర చికిత్సలు చేయించనున్నట్లు లయన్స్‌క్లబ్ డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ తెలిపారు. కంటి పరీక్షలకు వచ్చి వృద్ధులను అధైర్య పడవద్దని లయన్స్‌క్లబ్ ఆఫ్ బెల్లంపల్లి వారి సహకారంతో ఉచితంగా ఆపరేషన్‌లు చేయిస్తామని అదే విధంగా ప్రతి మంగళవారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందని ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆప్తమాలజిస్ట్ వస్.గోపి, తదితరులు పాల్గొన్నారు.

## వర్ష తీవ్రత ప్రాంతాలను పరిశీలించిన కలెక్టర్, ఎమ్మెల్యే

**పెంచికల్‌పేట్ ,ప్రభాతవార్త :**



పెంచికల్‌పేట్ మండలంలోని మంగళవారం రోజు ఎమ్మెల్యే కోనేరు కోనప్ప, జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావుతో కలిసి పెద్ద వాగు వంతెన వద్ద అప్రోచ్ రోడ్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ వర్షాలు మరి కొద్ది రోజులు ఉన్నందు వల్ల వాగు ప్రాంతాలలో మరియు చేపల వేటకు వెళ్లే వారు జాగ్రత్త వహించాలని అన్నారు. అలాగే అప్రోచ్ రోడ్డు వద్ద మట్టి నుండి వాహనాలు స్కిడ్ అయ్యే అవకాశం ఉన్నం దున జాగ్రత్తగా ప్రయాణించాలని అన్నారు. వీరి వెంట బీఆర్ఎస్ అధ్యక్షుడు చౌదరి తిరుపతి, కోఆప్షన్ మెంబర్ సాజీద్, బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

### నిండు వర్షంలో ఎంజెపి ఆర్‌సిఓ తీరు నిరసిస్తూ

# వివిధ సంఘాల ఆధ్వర్యంలో నిరసన

**నర్సపేట, జులై 18, ప్రభాతవార్త**

నిండు వర్షంలో ఎంజెపి ఆర్‌సిఓ తీరు నిరసిస్తూ ఏబివిఎస్‌ఎఫ్,ఏఐఎఫ్‌డిఎస్,ఎంఎస్‌ఎఫ్ సంఘాల ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు.అనంతరం ఏబివిఎస్‌ఎఫ్ జిల్లా కార్యదర్శి బోట్ల నరేష్,ఏఐఎఫ్‌డిఎస్ రాష్ట్ర కార్యదర్శి గడ్డం నాగార్జున, ఎంఎస్‌ఎఫ్ ముఖేష్ మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల సమస్యల మరియు ట్రాన్స్ఫర్లు ఇంటర్మీడియట్ ఆడ్మిషన్ కోసం ఉమ్మడి వరంగల్ జిల్లి నుండి వివిధ ప్రాంతాల నుండి సుమారు 10 గంటల 30 నిమిషాల నుండి విద్యార్థి యొక్క తల్లిదండ్రులు కార్యాలయం వచ్చి వారి సమస్య చెప్పుకోవడానికి సంబంధిత ఎంజెపి ఆర్‌సిఓ మనోహర్‌రెడ్డికి ఫోన్ చేయగా సమస్యపై ఫోన్ ఎత్తకుండా విద్యార్థుల పట్ల వివక్షత చూపుతూ అవసరం ఉంటేనే కార్యాలయంకు ఆండి లోకపోతే పొమ్మనే విధంగా మాట్లాడుతున్నారని విద్యార్థులు చెబుతున్నారు. గురుకుల సమస్యలు చెప్పుకోవడానికి కార్యాలయానిక వెళితే కార్యాలయంకు ఎవరు రావద్దు అని హెచ్చరిస్తున్నారు. గతంలో కూడా విద్యార్థుల పట్ల నిరనక్ష్యం చేస్తున్నారని పై అధికారుల దృష్టికి తీసుకువెళితే పై అధికారులు స్పందించి ఇతని శాఖపరమైన చర్యలు తీసుకున్నారు. అయినా తీరు మాలరలేదని తీరుమారని ఆర్సీవో మనోహర్‌రెడ్డి ఇటీవల కాలంలో నూతనంగా ఏర్పాటు చేసిన మహాత్మ జ్యోతిరావుపూలే గురుకుల పాఠశాలలో అనేక సమస్యలు ఉన్నాయని వివిధ దినపత్రికలలో రావడంతో అట్టి సమస్యలు అధికారి దృష్టికి విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో తీసుకువెళ్తామని కార్యాలయానకి వెళ్గగా కార్యాలయంలో ఉండుండు ఫోన్ చేస్తే ఫోన్ ఎత్తడు... ఆఫీసు సమయంలో ఫోన్ చేస్తే ఫోన్ ఎత్తగలరని మెసేజ్‌పెడితే కలెక్టర్ కార్యాలయంకు ఫోన్ నెంబర్ ఉందా అలాగే సమస్యలు ఉంటే కార్యాలయం వచ్చి సమస్య పరిష్కరించుకోవాలని మేసేజ్ పెడుతారు.



కార్యాలయం వస్తే కార్యాలయంలో ఉండరు. అదేవిధంగా గురుకులాల్లో నాణ్యత నియమాలను పాటించాలని కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలని పలుమార్లు చెప్పినప్పటికి కూడా వారిపై చర్యలు తీసుకోవాడం లేదన్నారు. ఇట్టి సమస్యలపై సంబంధిత అధకారులు స్పందించి విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వ్యవహరిస్తున్న సంబంధిత అధికారిపై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని ఐక్య విద్యార్థిత సంఘాల ఆధ్వర్యంలో కోరారు. కార్యక్రమంలో వినయ్‌ప్రమోద్, ప్రశాంత్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

### 24 గంటల విద్యుత్ అక్కర్లేదు అన్న మంత్రి దయాకర్ రావు

# రైతులకు బహిరంగా క్షమాపణ చెప్పాలి

### -మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్

**నర్సంపేట, జులై 18, ప్రభాతవార్త**

రైతులకు 24 గంటల ఉచిత కరెంట్ విద్యుత్తు అక్కర్లేదు అని చెప్పిన తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు రైతులకు బహిరంగ క్షమాపన చెప్పాలని లేని పక్షంలో నర్సంపేట శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి చెప్పించాలని నర్సంపేట మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్ డిమాండ్ చేశారు.తెలంగాణ పిసిసి అధ్యక్షులు ఎనుముల రేవంత్ రెడ్డి అమెరికాలో మీడియా ప్రతినిధులు మేధావులు ప్రశ్నిస్తున్న సమయంలో 24 ఉచిత విద్యుత్ అవసరమా,మీ ప్రభుత్వంలో కొనసాగిస్తారా అనే ప్రశ్నకు సమాధానం ఇస్తూ మూడెకరాలోపు సన్నకారు తెలంగాణలో 95 శాతం మంది ఉన్నారని గంటకు ఎకరం చొప్పున మూడు ఎకరాల భూమి ఉన్నవారికి మూడు గంటలు ఒకరోజు సగటున ఎనిమిది నుంచి తొమ్మిది గంటలు నాణ్యమైన విద్యుదిస్తే సరిపోతుంది కానీ తెలంగాణ ప్రభుత్వం 24 గంటల విద్యుత్తు రైతులకు ఉచితంగా ఇస్తున్నామని చెబుతూ వేల కోట్ల రూపాయల అక్రమాలకు పాల్పడుతున్నారని అని చెప్పే క్రమంలో ఆ మాటను వక్రీకరించి



రైతులకు కేవలం మూడు గంటలే ఉచిత విద్యుత్తు అని రేవంత్ రెడ్డి అన్నట్లుగా మంత్రి కేటీఆర్ వక్రీకరించడం ఇక్కడ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి దాన్ని పట్టుకొని దిష్టిబొమ్మ దహనం రైతు వేదికల వద్ద సభలు పెట్టుకొని ప్రజలు చీకొడుతున్న అదేపనిగా కాంగ్రెస్ పార్టీని రేవంత్ రెడ్డిని బదిలాం చేసే పని పెట్టుకున్నారన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్తు పథకాన్ని కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తుందని గతంలో కాంగ్రెస్ పార్టీ మాత్రమే రైతులకు ఉచిత విద్యుత్ అందించిన ఘనత ఉందని అన్నారు.

# నర్సంపేట నియోజకవర్గ మహిళలకు అద్భుత అవకాశం

### -ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి

**నర్సంపేట, జులై 18, ప్రభాతవార్త**

ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ కృషితో సిఎస్‌ఆర్ వారి సహకారంతో కెఎన్‌ఆర్‌సి కంపెనీ లింటెడ్ ఆధ్వర్యంలో మున్సిపల్‌తో సహా 6 మండలాలు కలిపి ఒక్కో మండలంలో 10 సెంటర్ల చొప్పున సెంటర్‌కు 50 మంది.మండలం మొత్తంగా 500 మంది చొప్పున 7 మండలాలు కలిపి నియోజకవర్గ వ్యాప్తంగా మొత్తం 3500 మంది మహిళలకు కుట్టుమిషన్ల శిక్షణతో పాటు ఉచితంగా మిషన్లను అందజేయడం జరుగుతుంది.ఇట్టి కార్యక్రమాన్ని బుధవారం మండల కేంద్రంలో మొదటి దశగా గౌరవ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ప్రారంభించనున్నారు.నెక్కొండ మండలంలోని ఒక్కో సెంటర్‌కు 50 మంది చొప్పున 10 సెంటర్లు కలిపి శిక్షణ ఇచ్చి వారికి శిక్షణ కాలం 30 రోజుల పాటు మంచి రుచికరమైన భోజనంతో వీక్లి వన్స్ నాన్ వెజ్ కూడా అందించబడుతుంది.ప్రతీరోజు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు శిక్షణ కేంద్రం నడపబడుతుంది.మొదటి దశగా బుధవారం నెక్కొండ మండలంలో ప్రారంభించుకొని మరో రెండు నెలల్లో నియోజకవర్గంలో మున్సిపల్‌తో సహ మిగతా అన్ని మండలాల్లో



కూడా ఉచిత శిక్షణ కేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంభించనున్నారు.శిక్షణ అనంతరం లేబర్ యాక్ట్ ప్రకారం 12-15 వేల రూపాయల సాలరీతో టెక్స్‌టైల్ పార్క్,కై టెక్స్, యంగ్ వన్ కంపెనీల్లో మహిళ స్వశక్తితో ఎదిగి కుటుంబానికి ఆర్థిక చేయూత నిచ్చే విధంగా ఉద్యోగ అవకాశాలున్నాయని ఇంత చక్కటి అవకాశాన్ని గృహి ణులు, నిరుద్యోగ మహిళ ామణులు,తప్పక సద్వినియోగ పర్చుకోవాలని ఈ సందర్భం గా కోరుతూ ఇట్టీ కుట్టు మిషన్లను జులై 24వ తేదీన మంత్రివర్యులు కేటీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని శిక్షణ పొందిన వారికి అందిం చనున్నట్లు ఎమ్మెల్యేపెద్ది సుదర్శన్ రెడ్డి తెలిపారు.

# ప్రతిమ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



**దుగ్గొండి, జులై 18, ప్రభాతవార్త**

మండలంలోని మేడపల్లి గ్రామంలో ప్రతిమ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించి మందులను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ప్రతిమ వైద్య నిపుణులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమ ఆరోగ్యంపై శ్రద్ద వహించాలన్నారు. వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాదులపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎద్దైనా అనారోగ్య సమస్యలు ఎదురైతే వెంటనే వైద్యులను సంప్రదించి తగు చికిత్స చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బి.చంద్రయ్య, ఆర్.వెంకటేశ్వర్లు, రమేష్, బాలవికాస ప్రతినిధులు రమ తదితరులు పాల్గొన్నారు.

# వందలాది కార్మికులతో ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ ముట్టడి



**నర్సంపేట, జులై 18, ప్రభాతవార్త**

తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలని మంగళవారం నర్సంపేట ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ వట్టడి చేయడం జరిగింది.దీనికి ముఖ్య అతిథిగా హాజరైన సిఐటియు జిల్లా నాయకులు హన్మకొండ శ్రీధర్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ ఉద్యోగులు గత 40 సంవత్సరాలుగా అతి తక్కుత వేతనాలతో నిత్యం పారిశుధ్య పనులు మంచినీటి సరఫరా తదితర అనేక పనులలో గ్రామలను ఉంచుతూ తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా సేవ చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని నిరవధిక సమ్మె చేయడం జరుగుతుంది.రాష్ట్ర ప్రభుత్వం సమ్మెను విచ్చిన్నం చేయడానికి అధికారులను పంపుతూ స్పెషల్ డ్రైవ్ పేరుతో గ్రామాలలో నాలుగు రోజులుగా కొత్తగా కార్మికులను పెట్టి పనులు చేయాలని అధికారులను ఆదేశించడం జరిగినది అందుకు మేము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం జిల్లాలోని కొడిమ్యాల మండల కేంద్రంలో పంచాయతీ సిబ్బందికి 10 నెలలుగా వేతనాలు లేవని తక్షణమే పెండింగ్ వేతనాలు చెల్లించాలని ముందు మా సమస్యలు పరిష్కరించాలని గ్రామాలలో మేము చేసే పని ఇతరులతో చేయిస్తే తక్షణమే అడ్డుకుంటామని మా పొట్ట మీద కొట్టొద్దని వివరిస్తామని రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించాలని అన్నారు.ఈ నెల 20న టెంట్ల వద్ద కుటుంబ సభ్యులతో నిరసన దీక్ష ఈ నెల 21న జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా మరియు వినతిపత్రం సమర్పణ జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ జిల్లా కార్యదర్శి అబ్బాదాసి అశోక్, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కోరబోయిన కుమారస్వామి, గ్రామపంచాయతీ కార్మిక నాయకులు జన్ను శ్రీను, పున్నం ఆనంద్, శనిగరం రాజేశ్వర్, ఎండీ యాకుబ్ పాషా, కాసు యాకయ్య, గాదం రాజలు, గార్లపెల్లి రాజు, భూక్య నరేష్, సీఐటీయు నాయకులు జిల్లా కందికొండ రాజు, గడ్డమీది బాలకృష పాల్గొన్నారు.

## సిపిఐ మండల కార్యదర్శిగా అనంతరెడ్డి

**చెన్నారావుపేట, జులై 18, ప్రభాతవార్త**

సిపిఐ మండల కార్యదర్శిగా పత్తి అనంతరెడ్డి సహాయ కార్యదర్శిగా గుగులోతు నర్సి ంహాలు ఎన్నికయ్యారు. గతంలో కార్యదర్శిగా ఉన్నటువంటి మర్రి సాంబయ్య అకాల మరణం చెందిన విషయం తెలిసిందే. దీంతో పదిమందితో కూడిన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఏర్పాటు చేశారు. అలాగే వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శిగా నర్సింహా నియమితులయ్యారు.

**సాంబయ్యకు ఘన నివాళి..**

కాగా సమావేశంలో స్వర్గీయ మర్రి సాంబయ్యకు కార్యకర్తలు ఘనంగా నివాళ్లర్పించి సంతాప సభ చేపట్టి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా డివిజన్ కార్యదర్శి అక్కపెల్లి రమేష్ మాట్లాడుతూ సాంబయ్య మృతి పార్టీకి తీరని లోటన్నారు. ఎలాంటి స్వార్థ్యం లేకుండా సాంబయ్య పార్టీ కోసమే పనిచేశాడన్నారు. ఆయన ఆశయ సాధన కోసం పాటుపడాలన్నారు. అలాగే నూతన కార్యవర్గం ఐక్యంగా ఉండి పార్టీ అభివృద్ధిపై దృష్టి పెట్టాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న విధానాలు ఎండగట్టాలన్నారు. ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని గ్రామ స్థాయి నుండి పార్టీని భలోపేతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకుడు గుంపెల్లి మునీశ్వర్, సీపీఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఇల్లందుల సాంబయ్య, బర్ల నర్సయ్య, మంచాల కొమ్మాలు, జన్ను సాంబయ్య, ఎరుకల శ్రీను, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.



## జనావాసాల మధ్య ఇథనాల్ పరిశ్రమ ఏర్పాటును విరమించుకోవాలి

**- పంటపొలాలు, ప్రజల ఆరోగ్యం దెబ్బతినే అవకాశం ఉంది**
**- జనావాసాలకు దూరంగా నెలకొల్పితే మాకు ఎలాంటి అభ్యంతరం లేదు**
**- రైతులకు సంఘీభావం తెలిపిన మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి**
**- మంత్రిని కలిసిన దిలావర్‌పూర్ మండల రైతులు**

*నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :* నిర్మల్ జిల్లా దిలావర్‌పూర్ గ్రామ పరిసర ప్రాంతంలో జనా వాసాల్లో నిర్మించ తలపెట్టిన ఇథనాల్ పరిశ్రమ ఏర్పాటును విరమించుకోవాలని, జనావాసాలకు దూరంగా పరిశ్రమను నెలకొల్పితే మాకు ఎలాంటి అభ్యంతరం లేదని మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డికి స్పష్టం చేశారు. ఇథనాల్ పరిశ్రమ ఏర్పాటును వ్యతిరేకిస్తూ దిలావర్‌పూర్ మండల రైతులు క్యాంపు కార్యాలయంలో మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డికి కలిసి వినతిపత్రం సమర్పించారు. పరిశ్రమ ఏర్పాటు వలన ప్రజల అనారోగ్యానికి గురయ్యే ప్రమాదం



ఉందని, పంట పొలాల్లోకి వ్యర్థాలు చేరుతాయని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి వారికి సంఘీభావం తెలిపారు. రైతులు, ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని స్థానిక ఎమ్మెల్యేగా వారికి అండగా ఉండాల్సిన అవసరం ఉందని, జనావాసాల్లో కాకుండా జనావాసాలకు దూరంగా పరిశ్రమ ఏర్పాటు చేస్తే మాకు ఎలాంటి అభ్యంతరం లేదని స్పష్టతనిచ్చారు. కేంద్ర ప్రభుత్వం స్థానిక ప్రజల అభిప్రాయాలను సేకరించి, అనుమానాలను నివృత్తి చేసి అనువైన ప్రాంతంలో ఇథనాల్ పరిశ్రమను ఏర్పాటు చేయాల్సి ఉండగా, అలా చేయనందు వల్లే రైతులు ఇక్కడ పరిశ్రమను వ్యతిరేకిస్తున్నారని వ్యాఖ్యానించారు.

## కోనేరు చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో టెట్, టీఆర్‌టి శిక్షణ

**... ఈనెల 19 నుండి 31 వరకు దరఖాస్తుల స్వీకరణ**
**... సెప్టెబర్ 1వ తేదీ నుండి శిక్షణ ప్రారంభం**
**...ఎమ్మెల్యే కోనేరు కోనప్ప**

*కాగజ్‌నగర్ ,ప్రభాతవార్త :* తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం త్వరలో టెట్, టీఆర్‌టి నోటిఫికేషన్ వెలువడుచున్న నేపథ్యంలో కోనేరు చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో అనుభవజ్ఞులైన నిపుణులతో ఉచిత శిక్షణ ఇప్పించడం జరుగుతుందని ఎమ్మెల్యే కోనేరు కోనప్ప అన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులతో ఈ విషయంపై చర్చించి నిర్ణయం తీసుకున్నారు. ఈ నెల 19వ తేదీ నుండి 31వ తేదీ వరకు అర్హులైన అభ్యర్థుల నుండి ఎమ్మెల్యే నివాసంలో దరఖాస్తులు స్వీకరించనున్నట్లు తెలిపారు. సెప్టెంబర్ 1వ తేదీ నుండి క్యాంపు కార్యాలయంలో నిపుణులతో శిక్షణ , భోజన వసతి కల్పించనున్నట్లు తెలిపారు. నియోజక వర్గంలోని అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో సీనియర్ అధ్యాపకుడు డి. లక్ష్మి నర్సింహం, ఎం. రాజ్ కమలాకర్‌రెడ్డి, ఏటుకూరి శ్రీనివాస్‌రావు, కటుకం మధూకర్, పూర్ణచందర్‌రావు, పి. సాంబశివరావు, మేడి చరణ్‌దాస్, శాంతికుమారి, పర్వతి రాజేశ్వర్‌రావు,



దొట్టిపట్ల రవికుమార్, డి. భాను ప్రకాష్, బి. ప్రశాంత్, లాలునాయక్, సుధాకర్, బాలకృష్ణ, ఎస్ రమేష్, ఎండి హిమాయత్‌అలీ, గులాం మహ్మద్ ముస్తఫా, బషీర్ అహ్మద్ ఖాన్ పాల్గొన్నారు. మరిన్ని వివరాలకు 9440 552821, 9493534883, 8309 653344, 9390223911 నెంబర్లను సంప్రదించాలని అన్నారు.

## ఎన్నికల నిర్వహణలో స్పష్టమైన ఓటరు జాబితా ఎంతో ముఖ్యం

**... జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు**

*ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో ,ప్రభాతవార్త*

ఎన్నికల నిర్వహణలో స్పష్టమైన ఓటరు జాబితా ఎంతో ముఖ్యమని జిల్లా కలెక్టరన బోర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ రాజేశం, డిఆర్‌ఓ రాజేశ్వర్‌తో కలిసి ఫోటో ఫోటో ఓటరు జాబితా రూపకల్పన పై ఎన్నికల అధికారులు, సహాయ ఎన్నికల అధికారులు, తహసీల్దార్లు, నాయబ్ తహసీల్దార్లతో స మీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ



ఏఎల్‌ఎంటి, డీఎల్‌ఎంటి శిక్షణ పొందిన వారు బూత్ స్థాయి అధికారులకు శిక్షణ ఇచ్చే సమయంలో ఓటరు జాబితా రూపకల్పన, ఓటు యొక్క విలువ తెలియచేయాలని తెలిపారు. 2వ ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమం కొనసాగుతున్నందున జిల్లాలో 18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరు తమ ఓటు హక్కు నమోదు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మహిళలు, దివ్యాంగులు, ఆదివాసి, ట్రాన్స్ జెండర్లు అర్హత గల వారి అందరి వివరాలు ఓటరు జాబితాలో ఉండేలా శ్రద్ధ వహించాలని తెలిపారు. ఓటరు జాబితా ఖచ్చితంగా సమర్థవంతంగా ఉన్నప్పుడే ఎన్నికలు సజావుగా సాగుతాయని తెలిపారు. ఓటరు జాబితా తయారు చేయడంలో బూత్ స్థాయి అధికారుల పాత్ర కీలకమైందని, వారికి శిక్షణ ఇచ్చే సమయంలో పూరిస్థా స్థాయిలో అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్లు, నాయబ్ తహసీల్దార్లు, ఏఎల్‌ఎంటి, డిఎల్ ఎంటిలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పూర్తిస్థాయిలో సౌకర్యాలతో విద్యాబోధన చేయాలి

**... జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు**

*కాగజ్‌నగర్ , ప్రభాతవార్త :*

విద్యార్థులకు పూరిస్థాయిలో సౌకర్యాలతో విద్యాబోధన చేయాలని జిల్లా కలెక్టర్ బోర్కడే హేమంత్ సహదేవరావు అన్నారు. మంగళవారం జిల్లాలోని కాగజ్‌నగర్ పట్టణంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, పాఠశాల, వసతిగృహం, బెజ్జూర్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల, చింతలమానేపల్లి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, కౌటాల మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం పాఠశాలలను ఎమ్మెల్యే కోనేరు కోనప్పతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు పూర్తిస్థాయి సౌకర్యాలతో నాణ్యమైన విద్యాబోధన చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. పాఠశాల పరిసర ప్రాంతాలలో పరిశుభ్ర నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని, విద్యార్థుల ఆరోగ్య పరిస్థితులపై



ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. అనంతరం పెంచికల్‌పేట వద్ద పెద్దవాగుపై నిర్మించే బ్రిడ్జి అప్రోచ్ రోడ్డు, బెజ్జూర్ మండలంలోని సలుగుపల్లి పెంచికల్‌పేట రహదారిపై నిర్మించిన వంతెన పనులను పరిశీలించారు. వంతెన నిర్మాణ పనుల కారణంగా ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కల్గకుండా అప్రోచ్ రోడ్డును ఏర్పాటు చేయాలని అధి ,కారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖ అధికారులు, పాల్గొన్నారు.

## రైతులకు నష్టపరిహారం అందించండి

*ఆదిలాబాద్, ప్రభాతవార్త:*



జిల్లాలోని రైతులు పండిస్తున్న పంటలు అతివృష్టి, అనావృష్టి అధిక వర్షాలు పడడం మూలంగా తాము పండించిన పంటలు నష్టపోయినప్పుడు రైతులకు నష్టపరిహారం ప్రభుత్వం నుంచి ఎలాంటి పరిహారం అందడం లేదని, రాష్ట్ర ప్రభుత్వం పున: సమీక్షించి నష్టపరిహారాన్ని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి ఈఖరీఫ్ సీజన్ నుంచే పంట బీమా పథకాన్ని అమలు చేయాలని తలమడుగు గ్రామ రైతులతో కలిసి కిసాన్ మిత్ర కో ఆర్డినేటర్ మేకల రమాకాంత్ యాదవ్ తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో రైతులు పద్మాకర్‌రెడ్డి, నేతుల గంగన్న, ఎలుగు ఆనంద్, శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు.

## ఆత్మవిశ్వాసంతోనే అభివృద్ధి సాధ్యం

**-ఎమ్మెల్యే రేఖ శ్యాంనాయక్**

*ఉట్నూర్, ప్రభాతవార్త:*



ఆత్మవిశ్వాసంతోనే అభివృద్ధి సాధ్యమని ఖానాపూర్ ఎమ్మెల్యే అజ్మీరా రేఖ శ్యాం నాయక్ అన్నారు. మంగళవారం మధ్యాహ్నం ఉట్నూర్ పట్టణంలోని నాక్ (ఎన్‌ఏసీ) వారు నిర్వహించిన 90 రోజుల కుట్టు శిక్షణను పూర్తి చేసుకున్న అభ్యర్థినియులకు ఎమ్మెల్యే రేఖ శ్యాంనాయక్ కుట్టుమిషన్లను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగ యువత కోసం ప్రభుత్వం కొన్ని సంస్థల ద్వారా కొన్ని ఉపాధి అవకాశాలు చేపట్టడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో ఉట్నూర్ ఎంపీపీ పంద్రా జైవంత్‌రావు, వైస్ ఎంపీపీ దావులే బాలాజీ, ఇంద్రవెల్లి మార్కెట్ చైర్మన్ శ్రీరామ్ జాదవ్, బీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షులు కందుకూరి రమేశ్, తదితరులు పాల్గొన్నారు.

## కులవృత్తులకు ప్రభుత్వం అండ

**-ఎమ్మెల్యే జోగురామన్న**

*ఆదిలాబాద్, ప్రభాతవార్త:*



విశ్వబ్రాహ్మణ విశ్వకర్మల అభ్యున్నతికి స్థానిక ఎమ్మెల్యేగా ఎల్లవేళలా పూర్తి సహకారం ఉంటాయని ఎమ్మెల్యే జోగురామన్న అన్నారు. ఆదిలాబాద్ పట్టణంలోని కైలాస్‌నగర్‌లో విశ్వ బ్రాహ్మణ విశ్వకర్మల సంఘ కార్యాలయాన్ని ఎమ్మెల్యే జోగురామన్న సంఘ సభ్యులతో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. సృష్టి గురువు విశ్వబ్రాహ్మణ ఆశీస్సులతో పాడి పంటలు సమృద్ధిగా ఉండాలని కోరారు. కులవృత్తులకు రాష్ట్ర ప్రభుత్వం రుణాల అందిస్తూ వారికి ప్రోత్సాహన్ని అందిస్తున్నామన్నారు. ఈకార్య క్రమంలో నర్సిములు, స్వామి, కిష్టయ్య, అధికార ప్రతినిధి గంగారెడ్డి, దుర్గం శేఖర్, రాంకుమార్, సురేందర్ పాల్గొన్నారు.

## అతిథి అధ్యాపకుల నియామకం కొరకు దరఖాస్తులు ఆహ్వానం

*కాగజ్‌నగర్ టౌన్ ,ప్రభాతవార్త :*

కాగజ్‌నగర్ ప్రభుత్వం డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపకుల నియామకం కొరకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డి. లక్ష్మీనర్సింహం తెలిపారు. కళాశాలలో చరిత్ర–2 , ఆంగ్లము-3, తెలుగు-2, కంప్యూటర్ సైన్స్ -2, రాజనీతి శాస్త్రం -2, కామర్స్ -2 ఖాళీగా ఉన్నట్లు తెలిపారు. అర్హులైన అభ్యర్థులు ఈనెల 21వ తేదీలోపు కళాశాలలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అభ్యర్థులు సంబంధిత విభాగంలో పి.జిలో 55 శాతం మార్కులు కలిగి ఉండాలని , ఎస్సీ,ఎస్టీ అభ్యర్థులు 50శాతం మార్కులు కలిగి ఉండాలని సూచించారు. మిగతా వివరాలకు 7013607011ని సంప్రదించాలని తెలిపారు.